# మిస్టర్ డస్టర్

## 1

తారామతి అన్నీ ప్యాకెట్సుగా చేసి. పొట్లాలన్నీ భద్రంగా సంచీలో పెట్టింది. రెడ్‌క్రాస్ మెంబర్స్! ఛెయిర్మన్, క్లబ్‌మెంబర్స్, హెల్పర్స్ వచ్చేశారు.

మిసెస్ డస్టర్। అన్నీతయారు చేసేశావే మేమింకా యే మైనా సాయం చేయాలేమో అనుకుంటూ వచ్చాము అందర్నీ పికప్ చేసుకుంటూ వచ్చేవప్పటికి ఆలస్యమైంది. చాలామంది తయారై వాకిట్లో నిలబడిలేరు టెన్‌మినట్స్ ఫిఫ్టీన్ మినిట్స్ వెయిట్ చేయాల్సివచ్చింది. అన్నారు నిలబడే,

ఫరవాలేదు. డ్రింక్ తాగి బయలుదేరుదాము!

ఒక్కొక్కటేతెచ్చి బల్లమీదుంచింది ద్రాక్షడ్రింక్ గ్లాసు లందుకున్నాయి నిలబడేపూర్తి చేస్తున్నారు.

"థాంక్స్ మిసెస్ డస్టర్ మీరెప్పుడూ మంచి ఆలోచన చేస్తారు. మనము అన్నీ వంచి వచ్చేవప్పటికి యెంత టైమౌతుందో! టీ అన్నా తాగకుండా బయలుదేరాము పాలపొట్లాలు రాలేదు. మిల్క్‌పౌడర్ అయిపోయింది. స్నానం అలంకారానికి టైమ్ సరిపోయింది,

ఇప్పుడు యేడున్నరే అయింది. అన్నాది అనీ జేమ్స్ ఛైర్మన్ ఆమె కలెక్టరుగారి భార్య.

మొదట లేడీస్‌క్లబ్, జాతీయ గీతంపాడి, జెండాయెగరేసి పిల్లలకి బిస్కత్తులు పళ్లు వలకాబలపం వంచాలి తర్వాత

బీదలకు అన్నం పొట్లాలు పాతదుస్తులు డిస్ట్రిబ్యూట్ చేస్తాము హెల్త్ సెంటర్‌కీ, డేకేర్ సెంటర్‌కీ, కేరాఫ్టర్ హోమ్‌కీ వెళ్ళి ప ఢ్లు రాగిమాల్టూ రోజుల బిడ్డలకి గౌన్లూ, చొక్కాలూ పంచుతాము అక్కడనించి హాస్పటల్‌కి వెళ్ళి మెటర్నిటీ వార్డ్‌లోనూ చిల్డ్రన్స్ వార్డులోనూ, టి. బి. వార్డ్‌లోనూ, బత్తాయీ, అరటిపండూ పేషంట్సుకి పంచుతాము అప్పుడు నగలదుకాణాలుండే బజారు కెళ్ళి, పిల్లలచేతజాతీయ గీతాలు పాడించి, అక్కడ సెక్రెటరీ తినమని యిచ్చినవి తిని. పోలీస్ గ్రౌండ్స్‌కి వెళ్లి యెంటర్‌టెయిన్‌మెంట్‌చూసి జండావందనం చేసి మ్యూజికల్ ఛైర్ ఆటలో పాల్గొంటాము ఇంటికి చేరేవ్పటికి ఒంటిగంట అవుతుంది డ్రింక్ తాగేవ్పటికి కడుపులో చల్లగావున్నది థాంక్స్ అన్నాది అనీజేమ్స్,

కారు యిమ్మని అడిగి తీసుకున్నారా? మిసెస్‌డస్టర్ అందరం ఒకజీప్‌లో యిరికిరి కూచునివచ్చాము. డి ఐ జీ యూసఫ్‌సాబ్ భార్య ఓచిన్నకారు తెచ్చిందికానీ, చాలదు. అనడిగింది అనీ,

మిసెస్ డస్టర్ విచారంగా చూసింది,

సారీమేడమ్. నిన్ననే నాఆలోచన పసిగట్టారు డీయస్ ఓడ్రైవరుతో చెప్తుంటే విన్నారు నావెనకనించియెదుటికి వచ్చి అనేశారు. కారుతీసుకుని అందర్నీ వెంటేసుకుని, బలాదూర్ తిరిగిరావాలని ప్లాప్ వేసినట్టున్నారు నేను అయిదురోజులు కాంప్ వెళ్లాలి నడిచి వెళ్ళరమ్మనా నీవుద్దేశం అంతమంది ఫ్రెండ్సుని సంపాయించావు యెవరికార్లో వెళ్ళి నావెళ్ళచ్చునే

అలా అని పూరుకోక డ్రైవర్ని కారుతాళాలిచ్చేయమని తీసేసు కున్నారుమేడమ్, అన్నది.

ఒక మెంబర్ దూరంగా వెనకగావున్నది. మెల్లిగా విన వడకుండా ప్రక్కనేవున్న మెంబరుతో అన్నది.

ఆ ఆఫీసరు కాపేరందుకే వచ్చి స్థిరపడింది. ఆమె ఆలో చనలన్నీ చెరిపేస్తూ, తన ఆలోచనలూ ఆశయాలూ ఆమె బుర్రలోకి సరఫరా చేస్తూ వచ్చాడు,

డోంట్‌వరీ, మిసెస్ డస్టర్ మనకు సాయంత్రం గూడా ప్రోగ్రామున్నది మీకారు నేవట్టుకుంటాలే దోవలో సియిగారి భార్యను పట్టుకోవాలి వారి యెంబాసిడర్ గూడా పట్టుకుందాము కారుకీస్ ఆమెచేతిలోనే వుంటాయి కమాన్ వీధిగుమ్మం దాటింది

మెంబర్స్ నవ్వుతూ సరంజామా తీసికెళ్లి జీప్‌లోనద్దారు పనిమనిషి సంచీలు, బుట్టలు తెచ్చిసర్దివుంచింది. జీప్‌కదిలి పోయింది.

యెంబాసిడరూ వట్టుకున్నారు. కొన్నిదాంట్లో సర్దిదాంట్లో యెక్కి వద్దుకూర్చున్నారు. యెంబాసిడర్ కదిలిపోయింది. ఒకమెంబర్ పక్కనే వున్న మెంబర్ని పొడుస్తూ చెవిలోఅన్నది. మిస్టర్‌డస్టర్ నాకు బాగా తెలుసు నేనూ మిసెస్‌డస్టర్ హైస్కూ ల్లోనే సహాధ్యాయులము అప్పుడు టైప్ షార్ట్‌హాండ్ తీసుకు న్నది. ఆప్షనల్స్‌గా సైన్సెస్ చదవాలి. అదీగొప్ప టైపిస్ట్‌ని అందరూ గౌరవించరు, అని ఆప్షనల్స్ మాన్పించి సైన్స్‌క్లాస్‌కి పంపాడు అని నవ్వింది.

యెంబాసిడర్ స్మూద్‌గా దూసుకు పోతున్నది, మరో మెంబర్ వినవే విన్నది.

నువ్వు చెప్పింది యిక్ష్వాకుల నాటి సంగతి, ఈమధ్యే జరిగింది రాష్ట్రపతి యీ వూరువచ్చారు ఆఫీసర్లందరికీ ఆహ్వానా లందాయి. నేను వాళ్ళింటో డ్రాయింగ్‌రూమ్‌లో వున్నా, క్ర్యాక్ యెంబ్రాయిడరీ, కచ్‌వర్క్ నేర్పుతున్నది. అందుకని వెళ్ళి కూచున్నా డైనింగ్ రూమ్‌లోనించి మాటలు వినిపించాయి టైమ్ మధ్యాహ్నం మూడుగంటలు. అప్పుడూ యిలాగే అన్నాడు.

నువ్వు గూడా రాష్ట్రపతిని చూడ రావచ్చని యిన్విటేషన్ వచ్చింది నీరెండెళ్ళకూతుర్ని చంకవేసుకొస్తావుగా బోలు నా వెంట అక్కడ కుర్చీలమీద నంబర్లుంటాయి, నీనంబరు నీవే చూసుకునికూచోవాలి. పిల్లనితేరాదు అక్కడ బ్రెస్ట్ ఫీడింగ్ చేయరాదు. యేడుస్తుందంటావేమో ప్యాన్ కిచ్చి యెటన్నా వంపు టైమ్‌కిరెడీగావుండు నేను నీకోసం వెయిట్ చేయను.

అలాగుసగుసలాడుతూ సభ్యరాంద్రుడు యెంజాయ్ చేస్తుం డగా వాహనం గమ్యం చేరింది.

వాళ్ళప్రోగ్రామ్ పూర్తయే లోపల వూసులాడుకుంటునే వున్నారు మెంబర్స్, విందు సమయంలో వక్కవక్కనే కూచున్నారు. అన్నం పొట్లాలు పూర్‌ఫీడింగ్‌ని పంచేప్పుడూ పక్కపక్కనే నిలబడిచేశారు.

పిల్లల పెంపకంలోనూ అంతే ఆ ఆఫీసర్ ఆమెవ్వయంగా కుట్టిన దుస్తులూ, ముచ్చటపడికొన్న రెడీమేడ్ దుస్తులూ ఆడ పిల్లలవి, రెండ్‌క్రాస్‌కిచ్చేయమనీ, వరదబాధితులకిచ్చేయ మనీయిప్పించాడు. తానుకొన్న బోయిస్‌రెడీమేడ్ దుస్తులు

తొడిగి, నమ్మర్ క్రాప్ చేయించాడు నగలు పెట్టద్దని, ముక్కు లూ చెవులూ పట్టించద్దని కట్టడి చేశాడు.

అలాటి పిచ్చిపన్లు చేస్తే యిప్పటినించే, పెళ్లి అనీ మొగుడనీ సంసారమనీ ఆలోచనలువస్తాయి పిల్లలు పెద్దచదువులు చదివి పెద్దజాబ్స్ చేయాలి. అని ఆమె ఆలోచనలూ కోకలూ డస్ట్ చేసేశాడు.

టీచర్ బ్లాక్ బోర్డ్‌మీద డస్టర్‌తో తుడిచేస్తాడే సరిగ్గా అలాగే తుడిచేస్తాడు. క్రమంగా అసలు పేరు దాసారావ్ అనేది తుడుచుకు పోయి యీపేరు స్థిరపడింది.

బాగానేకుదిరింది, నేనైతే యే నాడో డస్టర్ నుంచి విడాకులు తీసికుని వుండేదాన్ని ఆవిడా మన్నించటమేమిటీ

నీవేపు హేమా హేమీలున్నారు. ఆమెవేపు వారూ యీ డస్టర్నే పట్టుకు దేవులాడుతారు. ఓసారి సూచన చేసిందట. విడాకులివ్వనన్నాడుట గౌరవహానిట,

చిన్నయింట్లో వుండిపని తగ్గించుకుని, పనివాళ్ళను తగ్గించేయాలనీ, సోషల్‌వర్క్ చేయాలనీ ఆశపాపం! అదీతుడిచేశాడు లంకంత క్వార్టర్సు ఓఫామిలీని వనిలో పెట్టాడు ప్రిన్స్‌లాగావుండాలట, ఆవిడకు ఖావదారిద్ర్యం వున్నాదిట. హైథింకింగ్‌లేదని గేలిచేశాడు,

## 2

మధ్యాన్నం విరామం ముగిసింది సాయకాలం నాలుగున్నరకి యల్సీసీవారు యెంటర్‌టెయిన్ మెంటుకి ఆహ్వానించారు.

రెండుజీపుల్లో మెంబర్లు వచ్చి బంగ్లాముందుదిగారు. అనీ జేమ్సుషెడ్ ముందుక్లీన్ చేయ బడుతున్న కారుచూసింది నవ్వుతూ కారుదగ్గర కెళ్ళింది.

కీస్ యిటిచ్చేయ్! అని డ్రైవర్ దగ్గర్నించి కీస్ అందుకున్నది. డియమ్ ఓ డ్రాయింగ్ రూమ్‌లో ఉన్నాడు.

నమస్తే! మీభార్యాని కారు తెమ్మంటే యేదోకుంటిసాకు చెప్పి డిజపాయింట్ చేసింది. లకీగా మీరు అందాలు బంగ్లాలోనే. మీకారు రేపుగానీ మీకందదు. అంబులెన్సు వాడుకునే హక్కున్నది మీకు బోవాలి రాత్రి వదిన్నరకావచ్చు మీభార్యాని మీకూ వదిలేశ్పటికి అని వీదిలోకొచ్చింది.

కొంతమంది మెంబర్సు క్రోటన్సు చెట్ల చాటు కెళ్ళి నవ్వాపుకున్నారు

కలెక్టరుగారు కొని డెన్షల్ రిపోర్టిస్తారు తక్కిన ఆఫీసర్లకి యెలా యెదిరించగలరు దస్టరగారు.

అనీజేమ్సు అందర్నీ వెంటబెట్టుకుని రెండు జీపుల్లోనూ కార్లోను వెళ్లిపోయింది-

వినోదకార్యక్రమం చాలా బాగున్నది వెనకవరసల్లో కూచున్న మెంబర్సు నవ్వుకుంటూ చెప్పుకుంటూనే ఉన్నారు.

హాస్పటల్లో, డిస్ట్రిబ్యూట్ చేయటానికెళ్ళి నవ్వుదస్టరు గారు కొన్నిభాగాలు చూపెందుకు వచ్చారు అప్పుడూ అంతే

డెనిన్నవరాహ్వానించారు ఆహ్వానం లేనిదీ రారాదు మేంనడిపే భాగం వేపు గవర్నగారు నీకు స్పెషల్ ఆహ్వానం పంపారాః యేదీచూపు అన్నారునలుగురిలో

నేరాలేదండి కలెక్టరుగారి భార్య, గవర్నరుగారి భార్యతోలు కొచ్చారు మమ్మల్ని వారినెదిరించి యింటికి పొమ్మంటారాః క్లబ్‌లో పే్రియర్ సాంగ్ పాడమన్నారు పాడాను అదీ తప్పేనేమో మీపర్మిషన్ లేనిదీపాడరాదేమో కాని స్వీట్ వాయిస్ అని గవర్నరుగారిసతీమణి వీపుతట్టి నన్నులాక్కుచ్చారు అన్న దెలాగైతేనేం మొహం యెఱ్ఱబడిండలా అంటుండగా

ఆటువంటి స్వభావాన్ని హాపెసిల్‌నేస్ అంటారు పోను పోను ఆవ్యాధి ముదురుతుందేగాని నయంగాదు

ఇప్పటికే చాలాముదిరింది తెలుస్తూనే కనబడుతునే వున్నది వినబడుతూనేవున్నది ఆమేమో యీడువచ్చిందని మాచ్ చూస్తుంది ఈయన వదగొడతాడు పిల్లలమెయిన్ సజ్జక్ట్ గూడా ఆయువ యెన్నికే వాళ్లు తీసుకుంటామన్నాది తుడిచేశాడు, దస్టర్ చాలామంది అంతేపోయీ తమతలలో పురుగులు యితరుల తలలోకి యెక్కిస్తారు జాగర్తవుండాలి

అలానవ్వుకుంటుండగా వారి మధ్యవున్న ఒకమెంబర్ లేచింది,

నేను పోతాను జీప్ అక్కర్లేదు మీకుసార్టటమ్ డ్రైవ వున్నాడు కారుతెచ్చాడు అరుల్నరకల్లా వంపేయాలి అని వెళ్లిపోయించి.

సరీగ్గా ఆసమయానికి మిస్టల్‌డస్టర్ అటుగావచ్చాడు. యెవరికోవమన్నా చూస్తున్నాడేమో.

ఒక నభ్యురాలులేచి నవ్వుతూ సౌదరంగా ఆహ్వానించింది

రండి. రండి యిలాయీఖాళీ అయిన కుర్చీలోకూచోండి. యెక్కడా కనబడలేదని చూస్తున్నాము, కూచున్నా డాఫీసర్.

మీసంగతే చెప్పుకుటున్నాము. మీరెంతబాగా మీపేరు సార్థకంచేస్తున్నారో, మీసాటి ఆఫీసర్లూ, కిందిపుద్యోగులూ చెప్తూవుంటారు. ఉచిత సలహాలివ్వటంలోనూ, యితరుల ఆలోచనల చెరిపేయుటంలోనూ మీకు మీరెసాటిట. అని నవ్వుతూ అంటే. వినబడనట్టూ, అర్థంగానట్టూ నవ్వుతూ చూశాడు మిస్టర్ పస్టర్.